## రైతులను ఆగం పట్టించేలా ఉన్నారు..



తరిగొప్పుల, నవంబర్ 26 : 24గంటల ఉచిత కరెంట్‌తో హాయిగా వ్యవసాయం చేసుకొని మంచి పంటలు పండిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయం మీద సోయి లేదు. చిన్న సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్లు వాడరు అనే విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుకుంచుకోవాలి. ఎన్నికల్లో లబ్ధికోసమే కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24గంటల కరెంట్ రైతులకు ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం ఇలా రైతులతో రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెసోళ్లు వ్యవసాయాన్ని డెవలప్ చేసుడు కాదు మొత్తం ఆగం పట్టించేటట్లు ఉన్నారు. ఆ కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు. మా రైతుల కష్టాలు తెలిసి సాయపడుతున్న రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ వెంటే మేమంతా ఉంటాం.

*- పింగిళి జగన్మోహన్ రెడ్డి, రైతు, తరిగొప్పల*

## ధరణి భూములకు రక్షణ



బచ్చన్నపేట, నవంబర్ 26 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో భూములకు మంచి రక్షణ ఉంది. ధరణి పోర్టల్ ఎంతో మేలు చేస్తుంది. పైరవీలకు తావు లేదు. గతంలో భూములకు రక్షణ లేకుండే. పట్టాల కోసం ఎన్నో పాట్లు పడ్డం. ధరణితో భూముల పంచాయతీలు తగ్గినయ్. ఇంతకు ముందు భూముల లెక్కలు రాసే సార్లు ఒకరి భూములు మరొకరి పేర మీద రాసేది. ఇప్పుడైతే ధరణి ఎత్తివేస్తమని కాంగ్రెస్ అంటుంది. ధరణితో నిమిషంలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ అయిపోతుంది. ఎవరి పైరవీలేదు. అప్పుడు వేలల్లో పలికిన భూముల ధరలు నేడు లక్షల్లో పలుకుతున్నయ్. కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలే. ఆలోచన చేయాలే రైతన్నలు. మన కోసం ఎవరు మంచి చేస్తున్నరు అనేది ఆలోచించాలి. వారికే అండగా నిలుద్దాం.

*- పాతూరి పెద్ద రాంరెడ్డి, ఆలింపూర్, బచ్చన్నపేట మండలం*



# జనగామ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- మొదటి జీవోలోనే చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- ధూళిమిట్ట మండల అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మద్దూరు మండలంలో విస్తృత ప్రచారం





ధూళిమిట్టలో మహిళలను ఓటు అడుగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నర్సాయపల్లిలో భారీ ప్రచార ర్యాలీ

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 26 : జనగామ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించాలని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్, ధూళిమిట్ట, తోర్నాల, జాలపల్లి, అర్జున్‌పట్ల, కమలాయపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు డప్పు దరువులు, ఒగ్గుడోళ్ల చప్పుళ్లు, కోలాటాల మధ్య బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు డబ్బులు అందకుండా, రుణమాఫీ కాకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారని, అయినప్పటికీ ఎన్నికల సంఘం రైతుబంధు డబ్బుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రెండ్రోజుల్లోనే రైతుల అకౌంట్లలో డబ్బులు పడుతాయన్నారు. మొదటి జీవోలోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయించే బాధ్యత తనదేనన్నారు. తాను తెలంగాణ ఉద్యమంలో 10 రోజులు చంచల్‌గూడలో జైలు జీవితం అనుభవించినట్లు గుర్తు చేశారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలాగా పూటకో పార్టీని మారలేదన్నారు. ధూళిమిట్టలో రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు విగ్రహం ముందు కేక్‌ను కట్ చేశారు. లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ధూళిమిట్టలో పద్మశాలి సంఘం పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ మద్దతు లేఖను పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అందజేశారు.

### 'ధూళిమిట్ట' అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి..

నూతనంగా ఏర్పడిన ధూళిమిట్ట మండలాన్ని దత్తత తీసుకొని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని గ్రామ సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన పల్లా మాట్లాడుతూ దత్తత తీసుకోవడంతోపాటు గ్రామ మేధావుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయక్‌సాగర్ ద్వారా గోదావరి జలాలు ధూళిమిట్టకు వస్తున్నట్లు తెలిపారు. ధూళిమిట్టలో మరిన్ని చెక్‌డ్యాంలు నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ధూళిమిట్టకు ఐకేపీ భవనంతోపాటు కస్తూర్బా పాఠశాలకు భవనాన్ని మంజూరు చేస్తానన్నారు. గ్రామంలో ఫంక్షన్‌హాల్‌ను నిర్మిస్తానని తెలిపారు. ధూళిమిట్టలో అద్భుతమైన నాయకత్వముందని ప్రశంసించారు.

కార్యక్రమంలో ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, మద్దూరు, ధూళిమిట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి, వైస్‌ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మిసాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, ఎంపీటీసీలు గూళ్ల సత్యకళాఆనందం, నందనబోయిన నర్సింహులు, మాజీ జడ్పీటీసీ పద్మావెంకట్‌గౌడ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు తాడెం శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇమ్మడి సంజీవరెడ్డి, ఓయూ జేఏసీ నాయకుడు జంగిటి కమలాకర్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర అరుణ, బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షులు బడుగుసాయిలు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

## 'పల్లా' గెలుపుతోనే పల్లెల్లో ప్రగతి

**రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే రాజయ్య**

నర్మెట, నవంబర్ 26 : బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుతో పల్లెలు ప్రగతి బాట పడుతాయని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్టు చర్చి, ఆగాపేట చర్చిలో పల్లా గెలుపు కోరుతూ ప్రార్థనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని, మెజార్టీ కోసమే మనమంతా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, ప్రజ్ఞపురం అంజయ్య, ఏర్పుల ఏబ్నేజర్ పాల్గొన్నారు.

## పల్లా గెలుపే లక్ష్యంగా ప్రచారం..

తరిగొప్పుల : జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలోని అక్కరాజుపల్లిలో ఎంపీపీ జొన్నగోని హరిత, సోలిపురంలో జడ్పీటీసీ ముద్దసాని పద్మజ, అంకుషాపూర్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి, అబ్దుల్‌నాగారం సర్పంచ్ అర్జుల రమ, మండలకేంద్రంలో దామెర ప్రభుదాస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, మండల సీనియర్ నాయకులు భూసయాదగిరి, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, వంగ బీమయ్య పాల్గొన్నారు.

## 'పల్లా'కు రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ మద్దతు

జనగామ, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రాష్ట్ర, జిల్లా లీగల్‌సెల్ కమిటీలు మద్దతు ప్రకటించాయి. ఆయన గెలుపు కోసం ఆదివారం నియోజవర్గంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. జనగామ జిల్లా లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట లీగల్ సెల్ కమిటీ, హైకోర్టు బార్ అసోసేయేషన్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ కల్యాణ్‌రావు సహా ప్రతినిధి బృందం పాల్గొన్నది. అనంతరం జిల్లా లీగల్ కన్వీనర్ పసునూరి మురళి ఆధ్వర్యంలో జనగామలో ఏర్పాటు చేసిన సమావేశం పల్లాకు భారీ మెజార్టీ కోసం కృషి చేయాలని నిర్ణయించింది. సమావేశంలో రాష్ట లీగల్‌సెల్ కమిటీ ప్రతినిధులు ఎం అజయ్‌కుమార్, జీ వేణుగోపాల్, శ్రీనివాస్, క్రాంతి పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జనగామ చౌరస్తా, నవంబర్ 26 : భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన అంశాలను చదువుతూ ఉద్యోగులందరితో ప్రతిజ్ఞ చేయించారు. మూవ్‌మెంట్ 21 జనగామ డిస్ట్రిక్ట్ రెస్పాన్సిబుల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వన్ కే రన్ నిర్వహించారు.

## నేడు దళితుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ చౌరస్తా, నవంబర్ 26 : సూర్యాపేట రోడ్డు మార్గంలో ఉన్న ఎన్ఎంఆర్ గార్డెన్‌లో సోమవారం (నేడు) ఉదయం 11గంటలకు దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ పీఎస్ సుగుణాకర్‌రాజు తెలిపారు. ఆదివారం స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత సంఘాల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, చంద్రకళారాజు, నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అందిస్తాం

**బచ్చన్నపేట ఎన్నికల ప్రచారంలో పల్లా తనయుడు అపురూప్‌రెడ్డి**

బచ్చన్నపేట, నవంబర్ 26 : ''మా ఆసుపత్రికి రండి ఉచితంగా వైద్య సేవలు అందిస్తాం.. పైసా ఇవ్వాల్సిన పని లేదు.. వైద్యం చేయించి తిరిగి ఇంటి దగ్గర దిగబెడుతాము.. ఘట్‌కేసర్ దగ్గరే మా దవాఖాన ఉంది. అందులో నేనే డాక్టర్‌ను'' అని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనయుడు పల్లా అపురూప్‌రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేటలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఆప్కోమాజీ చైర్మన్ మండల శ్రీరాములు, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధ, జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరేందర్, యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ బొమ్మెన ఆంజనేయులు, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత కొండి వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి ఇంటింటా ఈవీఎంపై అవగాహన కల్పించి కారుగుర్తుకు ఓటేసి తన తండ్రి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు ఆజీం, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, మమత, భిక్షపతి, భద్రి, మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, సిద్ధిరాంరెడ్డి, గంగరబోయిన ఉప్పలయ్య, కక్కెర్ల రాజు, మమత, వినయ్, చారీ, మహేందర్‌గౌడ్, నర్సయ్య పాల్గొన్నారు. ఆలింపూర్‌లో సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు నర్సిములు, బాల్‌రెడ్డి, దాసారం శ్రీనివాస్, బాలయ్య, బాలరాజు, దండ్యాల కరుణాకర్‌రెడ్డి, భిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్ల య్య, సత్తిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, షరీఫ్, యాదిరెడ్డి, అంబదాసు పాల్గొన్నారు.



బచ్చన్నపేటలో ఓటు అభ్యర్థిస్తున్న పల్లా తనయుడు

## 'పల్లా'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 26 : జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 30వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమ, గుర్రం భూలక్ష్మినాగరాజు, మల్లిగారి చంద్రకళారాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. 19వ వార్డులో కౌన్సిలర్ బండ పద్మాయాదగిరిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### 'పల్లా గెలుపు అభివృద్ధికి మలుపు'

జనగామ రూరల్ : పల్లా గెలుపు జనగామ అభివృద్ధికి మలుపు అని బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ తెలిపారు. ఆదివారం మండలంలోని పెంబర్తి గ్రామంలో పల్లా గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి చేస్తారన్నారు. ప్రచారంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.